సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
12 ఆదివారం, మే 2024 పేజీలు: 08

# మేము గెలిస్తే అవినీతి రహితంగా మారుస్తాం

## టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి




ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: మేము గెలిస్తే ప్రొద్దుటూరు ను అవినీతి రహితంగా మారుస్తానని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరులో స్వేచ్ఛాయుత వాతావరణం కావాలంటే తవను టిడిపిని గెలిపించాలని కోరారు. జగన్‌ను నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఇప్పుడు వైసీపీ వారు పంచే డబ్బు ప్రతి రూపాయి ప్రజల నుండి దోచుకున్నదే అని స్పష్టం చేశారు. ప్రొద్దుటూరు లో అరాచకాలు అరికట్టాలంటే టీడీపీ నీ గెలిపించాలని, ప్రజలు ఓట్లు వేసే ముందు బాగా ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. తాను అయితే ప్రొద్దుటూరు లో ఒక్క అవినీతి జరగదు, జరగనివ్వనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, టిడిపి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి మార్గదర్శకుడు వైఎస్సార్

### ఆయన పాదయాత్ర నాకు ఆదర్శం
### ప్రత్యేక హెూదా కాంగ్రెస్ కే సాధ్యం
### కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ



కడప సిటీ మేజర్ న్యూస్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి దేశానికి మార్గదర్శకుడని, ఆయన చేసిన పాదయాత్రే నాకు స్ఫూర్తి అని కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ అన్నారు. శనివారం కడప బహిరంగ సభలో ఆయన ఉద్వేగ భరితంగా ప్రసంగించారు నేను చేపట్టిన జోడో యాత్ర దేశ వ్యాప్తంగా ప్రజల్లో చైతన్యాన్ని తెచ్చిందని చెప్పారు. గతంలో వైఎస్సార్ నాకు దేశం మొత్తం పాదయాత్ర చేయాలని చెప్పారని గుర్తుచేశారు నాకు అన్ని విషయాల్లో వైఎస్ మార్గదర్శకుడని చెప్పార పాదయాత్రతో ప్రజల్లోకి వెళ్తామని వైఎస్ తనకు చెప్పారని రాహుల్ అన్నారు పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలు తెలుస్తాయని అన్నారు భారత్ జోడో ద్వారా ఈ దేశపు వీదులు తిరిగి ప్రజల కష్టాలను తెలుసు కున్నానని చెప్పారు. గతంలో వైఎస్సార్ సామాజిక న్యాయం కోసం ఎంతో కృషి చేశారని చెప్పారు ప్రస్తుతం ఏపిలో సామాజిక న్యాయం లేదని చెప్పారు. నేడు రాజకీయాల్లో మార్పులొస్తున్నాయని చెప్పారు గతంలో వైఎస్సార్ డిల్లీలో ఏపి హక్కులపై పోరాటం చేశాడని చెప్పారు నేడు ఏపిని బీజేపీ టీమ్ నడిపిస్తోందని ధ్వజమెత్తారు. బీజేపీ అంటే బాబు, జగన్, పవన్ అని ఎద్దేవా చేశారు ఈ ముగ్గురి రిమోట్ కంట్రోల్ నరేంద్ర మోడీ చేతిలో ఉందని విమర్శించారు. మోడీ చేతిలో సిబిఐ.ఈడీలు ఉన్నాయని చెప్పారు అందుకే మోడీ చెప్పు చేతుల్లో నడుస్తున్నాయని విరుచుకుపడ్డారు వైఎస్సార్ సిద్ధాంతం

8లో




### పంపకాలలో వైకాపా జోరు - తడబడుతున్న టిడిపి
### ఓటుకు నోటు పైనే ప్రధాన దృష్టి - ఇప్పటికే తంతు పూర్తి చేసిన వైసిపి
### నోట్ల పంపిణీలో వెనక పడ్డ టీడీపీ - బహిరంగంగానే ఓటుకు నోటు

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : ఓట్ దికావో పైసా లేకేజావో అంటూ బహిరంగంగానే ఓటుకు నోటు పంపిణీ చేస్తూ రాజకీయ నాయకులు ఇంటింటికి తిరుగుతూ నోట్లు పంచి పెడుతున్నారు. పోలింగ్ కేవలం 24 గంటల సమయం ఉండడంతో ఇప్పటికే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్ని నియోజకవర్గాల్లో ఓటుకు నోటు పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసి, ఇప్పుడు టిడిపి పార్టీ పంపకాలు జరపకుండా అడ్డుకునేందుకు పక్కా వ్యూహంతో ముందుకు వెళ్తున్నారు. ఎలక్షన్లో ప్రచారాలు, హంగామా ఒక ఎత్తైతే పోలింగ్ కొద్ది గంటల ముందు ఓటర్లను ఆకర్షించడానికి పార్టీలు ఎంచుకునే డబ్బుల పంపిణీ, మద్యం పంపిణీ విషయంలో వైకాపా తన జోరును కొనసాగిస్తుంది. ఈ విషయంలో మాత్రం టిడిపి బాగానే వెనుకబడి ఉందని ఇప్పటికి చాలా నియోజకవర్గాలలో ఇలాంటి తంతు టిడిపి తరఫున చేయడం లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. అభ్యర్థులు, అనుచరులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు ఇలా అందరూ కలిసి గడప గడపకు వెళుతూ ఓటర్ స్లిప్పులను తీసుకుని వారికి ఓటు 2000 నుంచి 3000 రూపాయలు పంచి పెడుతూ తమ పార్టీకి ఓటేయాలని బహిరంగంగానే ఓట్లు కొనుగోలు చేస్తున్నారు. మరి ప్రజలకు కూడా రాజకీయ పార్టీలు ఎన్నికలు అయిపోయిన తర్వాత చేసేదేమీ లేదని, వచ్చిన కాడికి తీసుకుందాంలే అనే ధోరణితో వ్యవహరిస్తుండడంతో నోట్ల పంపిణీ జరుగుతుంది. మరి ఇరు పార్టీల వద్ద డబ్బులు తీసుకుని ఓటర్లు ఎవరికి మద్దతు పలికి ఎవరికి జలక్కు ఇస్తారో వేచి చూడాలి.

**ఓటుకు నోటు విషయంలో వైసిపి సూపర్ సక్సెస్**

ఓటర్లకు నోట్లో పంపిణీ విషయంలో వైకాపా పార్టీ సూపర్ సక్సెస్ అయినట్లు పలువురు ప్రజలు తెలియజేస్తున్నారు. నాలుగు రోజుల ముందే గ్రామాలలో నోట్ల పంపిణి పూర్తి చేసి, ప్రస్తుతం పోలింగ్ పై దృష్టి పెట్టారు. అలాగే అవతల పార్టీ వాళ్ళని డబ్బులు పంచకుండా అడ్డుకొని వీలైనన్ని ఓట్లు రాబట్టేందుకు గట్టిగానే కృషి చేస్తున్నారు. అన్నమయ్య జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలోని భారీగానే నోట్ల పంపిణీ కొనసాగిందని పలువురు చర్చించుకుంటున్నారు. ఎలక్షన్ ముందు రోజు జరిగే ఈ నోట్ల పంపిణీ కార్యక్రమంలో అభ్యర్థుల తలరాతల మారే అవకాశం ఉంది కాబట్టి మరి ఎవరి తలరాతలు మారనున్నాయో వేచి చూడాలి.

**ఓటుకు రెండు వేల నుండి మూడు వేలు**

అన్నమయ్య జిల్లాలో ఓటు విలువ 2000 నుండి 3000 రూపాయల వరకు పలుకుతోందని ప్రజలు తెలియజేస్తున్నారు. కొన్ని నియోజకవర్గాలలో రూ.2000 ఇస్తూ, ప్రతిష్టాత్మకంగా ఉన్న నియోజకవర్గాలలో రూ.3000లు కూడా పంచుతున్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కును ప్రజల నుండి నోట్ల ద్వారా నాయకులు కొనుగోలు చేస్తుంటే, మరికొందరు ఓటర్లు నేరుగా నాయకుల వద్దకే వెళ్లి తమకు డబ్బులు ఇవ్వలేదని, డబ్బులు

4లో

# అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లు

### నిత్యం ప్రజలతో ఉంటున్నా
### జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయడమే లక్ష్యం
### సంక్షేమ పథకాల నిధులను అడ్డుకుంటున్న టిడిపి
### నీరు చెట్టు పేరుతో టిడిపి నాయకులు కోట్లు కాజేశారు
### జిల్లా కేంద్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతా
### మీడియా సమావేశంలో వైసిపి అభ్యర్థి గడికోట శ్రీకాంత్ రెడ్డి



రాయచోటి, మేజర్‌న్యూస్: అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు సాగుతున్నానని. రాబోయే ఎన్నికల్లో ఓటర్లు ఆలోచించి ఓటు వేయాలని వైసిపి అభ్యర్థి గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నాడు వైయస్సార్సీపి కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరివాడు కావాలో కొందరి వాడు కావాలో పేదల పక్షపాతి కావాలో పెత్తందారు కావాలో అలోచించాలని విజ్ఞప్తి చేశారు. రాయ చోటి నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న తనకు మరొసారి ఓటు వేసి సేవ చేసుకునే అవకాశం కల్పించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

4లో

# ఇష్... గప్ చుప్...

### ఇక అంతా సైలెంట్ గానే -ప్రచారాలు బంద్
### పోలింగ్‌కు సర్వం సిద్ధం



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: ఇష్ గప్ చుప్ ఇక ప్రచారాలు బంద్ అయ్యాయి. నెల రోజులుగా హోరెత్తిన స్పీకర్ మూగబోయాయి. శనివారంతో ప్రచార పర్వం ముగియడంతో నాయకులు ఆఖరి 24 గంటల్లో నిశ్శబ్దంగానే తమ పనులు కానిచ్చేందుకు సిద్ధమయ్యారు. సోమవారం నాడు ప్రతిష్టాత్మకమైన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ మొదలు అవుతుండడంతో ఆఖరి 24 గంటల్లో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు నిశ్శబ్దంగా ప్రధాన పార్టీలు ముమ్మర ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి. ఇప్పటికే ఓటర్లను ప్రసన్నం చేసు కున్నా, ఆఖరి నిమిషంలో

4లో

# వైయస్సార్సీపి నుంచి టీడీపీలోకి చేరికలు



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ బ్రహ్మంగారిమఠంలోని కొత్తూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి జిల్లా యూత్ కమిటీ సభ్యులు ఆవుల దస్తగిరి మాజీ విలేకరి మలిలేని రామయ్య గోపిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన కొంత మంది గ్రామస్తులు అలాగే గంగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అంకిరెడ్డి పల్లె నారాయణరెడ్డి విజయమ్మ వారి అనుచర వర్గం మైదుకూరు టిడిపి ఇన్చార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆయన తమ్ముడు పుట్ట ఆనంద్ సమక్షంలో తెలుగు దేశం జెండా కండువను కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు సుబ్బారెడ్డి ముడుమాల పోలిరెడ్డి ఎస్సార్ శ్రీని వాసులు రెడ్డి సారే రామానాయుడు తిప్పన పట్టాభి నాయుడు రామసుబ్బారెడ్డి బోలా శ్రీని వాసులు రఘురామయ్య గోవింద పల్లె శ్రీరాములు ఉన్నారు.

# పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,నిస్సార్ అహ్మదులను ఆశీర్వదించండి

### అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణం 14వ వార్డు నుండి అన్న మయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు శనివారం వైఎస్ఆర్సిపి ఎంపీ మరియు ఎమ్మెల్యే అభ్యర్థుల విజయం కోసం భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఆర్టిసి బస్టాండ్ వరకు చేరుకోగానే అంబేద్కర్ సర్కిల్ లో ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి మరియు పెద్ద ఎత్తున నాయకులు,కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు.ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్న ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు.వైఎస్ఆర్సిపి అధికారం లోకి వస్తేనే పేదలందరికీ,ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు యధావిధిగా అందుతాయని వివరించారు. 14 వార్డు నందు కౌన్సిలర్ షేక్ షబానా ఆధ్వ ర్యంలో ఇంటింటికి వెళ్ళి వైకాపా మేనిఫెస్టో ను వివరిస్తూ కరపత్రాలు అందిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్,ఎంపీ అభ్యర్థి పి.వి.మిథున్ రెడ్డి లను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గత ఐదేళ్లుగా ప్రతి ఇంటికి అందిన సంక్షేమ కార్యక్రమాలు తిరిగి అలాగే కొన సాగాలంటే జగనన్నే అధికారంలోకి రావాలన్నారు.ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ. కరీముల్లా మాట్లాడుతూ తండ్రికి మించిన తనయుడుగా ఇచ్చిన మాటను తూచా తప్పక అమలు చేసే ఏకైక నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం,సమగ్రాభివృద్ధి చేయడమే అజెండా గా పనిచేసే ప్రభుత్వం వైఎస్ఆర్సిపి అన్నారు. కావున సోమవారం జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలంతా జగనన్న పాలనను ఆశీర్వదించి,ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు మోసపూరిత మాటలు నమ్మొద్దు

### యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి, సాహితీ రెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ బద్వేలు నియోజకవర్గ పరిధిలో పోరు మామిళ్ల మండలం రాజాసాహెబ్‌పేట పంచాయతీ నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం నిర్వహించారు ఎమ్మెల్సీ డి సి గోవింద రెడ్డి కుమారుడు కోడలైన దేవసాని ఆదిత్య రెడ్డి,సాహితి రెడ్డి గడపగడపకు వెళ్లి జరిగిన ఐదేళ్ల కాలంలో వైయస్సార్ సిపి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే ప్రస్తుత మేని ఫెస్టోలో పొందుపరిచిన సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ జోరుగా ప్రచారాన్ని కొనసాగించారు. ఇంటింటా ప్రచారంలో ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా చిరునవ్వుతో పలకరిస్తూ బద్వేలు అసెంబ్లీ అభ్యర్థి దాసరి సుధ, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డిల ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. మరొకమారు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని వారు కోరారు. అలాగే చంద్రబాబు నాయుడు చెప్పే మోసపూరిత మాటలు నమ్మి మాయలో పడద్దని ప్రజలకు క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో సర్పంచులు గాజుల పల్లె జనార్దన్ రెడ్డి, రవి చంద్రారెడ్డి, కల్లూరి రమణారెడ్డి, ఉప సర్పంచ్ గాజులపల్లె రవి చంద్ర రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పుల్లారెడ్డి, నారాయణరెడ్డి, ఈశ్వర్ రెడ్డి రామిరెడ్డి,పాల్గొన్నారు

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు

### అడిషనల్ ఎస్పీ వెంకటరామ్



జమ్మలమడుగు అర్బన్ సూర్య న్యూస్ జమ్మల మడుగు: నియోజకవర్గం లో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నా మని అడిషనల్ ఎస్పీ వెంకటరామ్ డిఎస్పి యశ్వంత్‌లు తెలిపారు ఈ సంద ర్భంగా ఏ ఎస్‌పి వెంకట్రావు మాట్లాడుతూ జమ్మలమడుగు అసెంబ్లీ నియోజక వర్గంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు గాను కఠిన చర్యలు తీసుకోవడం జరిగిందని ఇందులో భాగంగా 632 కేసు లు నమోదు చేసి 3347 కేసులను నమోదు చేయడం జరిగిందని వెపన్స్ 122 డిపాజిట్ చేయడం జరిగిందన్నారు. పారా మిలిటరీ దళాలచే రౌడీ శీటర్లకు కౌన్సిలింగ్ చేయడం జరిగిందన్నారు సమస్యాత్మక గ్రామాలను గుర్తించి 220గ్రామాలలో పల్లెనిద్ర కార్యక్రమం 250 గ్రామాలలో పల్లెదర్శిని కార్యక్రమం పారా మిలి టరీ దళాలచే నిర్వహించడం జరిగిందన్నారు, గ్రామాలలో 116 ఫ్లాగ్ మార్చ్ 21 చోట్ల నాగబంది నిర్వహించి ఎన్నికలు సజావుగా జరగడానికి చర్యలు చేపట్టామన్నారు 315 పోలింగ్ స్టేషనులకు 21 లొకేషన్స్ ఏర్పాటు చేశామని 126 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను గుర్తించమన్నారు. అనంతరం జమ్మల మడుగు డిఎస్పి యశ్వంత్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌన్సిల్ ఆధ్వర్యం లో అడిషనల్ ఎస్పీ వెంకటరామ్ ట్రైనింగ్ డిఎస్పి శ్రీకాంత్ నా ఆధ్వ ర్యంలో ప్రశాంత ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టమన్నారు 315 పోలింగ్ స్టేషన్లో 120 క్రిటికల్ చేశామని ఈ ఎన్నికలకు అరుణాచల్ ప్రదేశ్ గుజరాత్ లనుండి రెండు కంపెనీల పరా మిలిటరీ దళాలను రప్పించి 71 లొకేషన్స్ కవర్ చేస్తు న్నామన్నారు లిక్కర్కు సంబంధించి 28 8 కేసులను నమోదు చేసి 1700 లీటర్లు లిక్కర్ ను రెండు కేజీల బంగారు నాలుగు కేజీల వెండిని ఇన్కమ్ టాక్స్ ద్వారా రెండు పాయింట్ 13 కోట్ల రూపాయలు సీజ్ చేయడం జరిగిం దన్నారు 500 మంది సివిల్ 200 మంది సెంట్రల్ ఫోర్స్ ఎన్సిసి ఎన్ఎస్ఎస్ ల ద్వారా దాదాపు 2500 మందితో బందోబస్తు నిర్వహిస్తున్నామ న్నారు

# టిడిపి బలోపేతానికి లోకేష్ కొణిదెల కృషి అమోఘం

### - ఆర్.జె.వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనసన్మానం



మదనపల్లె,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ బలో పేతానికి ఎన్ఆర్ఐ లోకేష్ కొణిదెల కృషి అమోఘమని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్ కితాబునిచ్చారు. ఇందులో భాగంగా టిడిపి నాయకుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. శనివారం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ నందు టిడిపి కార్యాలయంలో వెంకటేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎన్ఆర్ఐ కొణిదెల లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను శాలువ,పూల మాల, పుష్ప గుచ్చాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భం గా అర్జె వెంకటేష్ మాట్లాడుతు ఎన్ఆర్ఐ కొణిదెల లోకేష్ మదనపల్లెలో తెలుగుదేశం పార్టీకి అందిస్తున్న సేవలకు కొనియాడారు. కొణిదల లోకేష్ అమెరికాలోని డల్లాస్ నగరంలో పెద్ద ఎత్తున తెలుగువారికి విద్య ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ సేవ చేస్తున్నాన్నారు. లోకేష్ కొణిదెల మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కార్యక్రమాలు చేపడు తున్నామన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఏపీలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమన్నారు. మదనపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా,ఎంపీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధిస్తా రని ధీమా వ్యక్తం. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అన్వర్‌బాషా, నవీన్ పెరవలి, వరుణ్ మార్పురి, నిరంజన్ నాని,రాజేష్ రాటకొండ, క్రాంతి అమ్మినేని, వంశీ నరసింహ, మహేష్, గగన్, మల్లికార్జున, రాజన్న, రఫీ, చలపతి, గండికోట గణేష్, ఈశ్వరి, లక్ష్మీదేవి, రెడ్డప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించండి

### వైసిపి అభ్యర్థి రాచమల్లు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ ఫ్యాన్ గుర్తుకి ఓట్లు వేసి వైసీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలి పించాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి స్వర్ణ వ్యాపారులను కోరారు. శనివారం ఆయన పట్టణంలోని ప్రముఖ బంగారు అంగళ్ళ సముదాయాలలో ఆయన ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. మే 13వ తేదీన జరగబోవు ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కడప పార్లమెంట్ అభ్యర్థిగా వైయస్ అవి నాష్ రెడ్డిని, ప్రొద్దు టూరు శాసనసభ అభ్యర్థిగా తనని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసినదిగా బంగారు అంగళ్లలోని సము దాయాలకు వెళ్లి ప్రతి ఒక్కరిని ఓట్లని అభ్యర్థించారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్ ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో ఎంపిపి

రామసముద్రం మేజర్ న్యూస్: కార్యక్రమంలో రామసముద్రం ఎం పి పి కుసుమకుమారి మరియ సచివాలయ కన్వీనర్ భాస్కర్, పాలాబత్తుల సుబ్రహ్మణ్యం, మహబూబ్ బాషా.ఆధ్వర్యంలోగ్రామ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికి వెళ్ళి జగనన్న ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఈనెల 13 వతేదిన జరగబోయే ఎన్నికల్లో మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని జగనన్న సంక్షేమ పాలన కొనసాగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కుసుమకుమారి సచివాలయ కన్వీనర్ భాస్కర్, పాలాబత్తుల సుబ్ర హ్మణ్యం, మహబూబ్ బాషా, బాబా, జబీబాషా, జబివుల్లా, అంజమ్మ, హరి, ఇంతియాజ్, కరీముల్లా, హైదర్ మైనారిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మద్యం సేవించి పోలింగ్ స్టేషన్ ఆవరణంలో కనపడితే తాటతీస్తా

## ఎస్ఐ నాగ మురళి



కలసపాడు.మేజర్ న్యూస్ : కడప జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీఐ సూచన సలహాలతో కలసపాడు మండలంలోని అన్ని ప్రధాన కూడలి వద్ద శనివారం సాయంత్రం 6 గంటల నుండి 14వ తేదీ ఉదయం వరకు జన సందడి లేకుండా 144 సెక్షన్ ను విధిస్తున్నామని ఎస్సై నాగ మురళి తెలిపారు. పోలింగ్ బూత్ కేంద్రాల వద్ద 100 మీటర్ల దూరంలో ప్రజలు ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రం ఆవరణంలో మద్యపానం సేవించి ఉన్నట్లయితే అటువంటి వారికి కఠినమైన చర్యలు తప్పవని, అలాగే ఎన్నికల నిర్వహణ అధికారులకు సహకరించని యెడల కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఓటు హక్కు వినియోగించుకునే వారు ఎలాంటి ప్రలోభాలకు లొంగవద్దని తెలిపారు. మండలంలో పోలీస్ పరిధిలో ఐదు మొబైల్ టీమ్స్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో ముఖ్యంగా క్విక్ రియాక్షన్ టీం వారు ఎప్పటి కప్పుడు అతివేగంగా స్పందించడం జరుగుతుందని తెలిపారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన, అల్లరి మూకలు ఎక్కడ ఉన్నా, ఈ క్రింది నెంబర్ కు 9121100632 ఫోన్ చేయవలసిందిగా ఎస్ఐ నాగ మురళి తెలిపారు. టీ బంకుల వద్ద, రచ్చబండల వద్ద, ఎలాంటి రాజకీయ విషయాలను రెచ్చగొట్టే మాటలను మాట్లాడకుండా ప్రజలు జాగ్రత్త వహించాలని తెలిపారు. ఎక్కడైనా ఇద్దరు ముగ్గురు కూడి ఉంటే వారి పైన 144 కేసు వర్తిస్తుందని తెలిపారు. ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో ఓటు మీ ఆయన తెలిపారు.

# ట్రిపుల్ ఐటీ విధ్యార్థులకు ఇంటర్న్ షిప్ ఒప్పందం



వేంపల్లె మేజర్ న్యూస్: ఆర్జియూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు ఆర్వీ అసోసియేట్స్ గ్లోబల్ సివిల్ ఇంజనీరింగ్ సంస్థ ఇంటర్న్ షిప్‌కు ఒప్పందం కుదుర్చుకున్నట్లు డైరెక్టర్ కుమార స్వామి గుప్తా తెలిపారు. ఆ సంస్థ తిరుపతిలోని ఐటిలో నిర్వహించిన సమావేశానికి ఆర్జియూకేటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. చెంచురెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ విజయ కుమార్ పాల్గొన్నారు. మొదటి విడతలో భాగంగా ట్రిపుల్ ఐటీ సివిల్ ఇంజనీరింగ్ 12 మంది విద్యార్థులకు నెలకు రూ. 10వేలు చొప్పున వేతనం లభిస్తుందన్నారు. ఈ సంస్థ తమ విధ్యార్థులకు ఇంటర్న్ షిప్ ఇవ్వడం చాలా సంతోషకరమన్నారు. విధ్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తిరుపతి ఐఐటి డైరెక్టర్ సత్య నారాయణ, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా ఓటును వినియోగించుకోండి



వేముల. మేజర్ న్యూస్: ప్రజలకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ప్రజలను కోరారు. మండలంలోని నల్లచెరువుపల్లి గ్రామాన్ని శనివారం సాయంత్రం సందర్శించిన ఎస్పీ గ్రామస్తులతో సమావేశమై ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని ఎవరు కూడా ప్రలోభాలకు, బెదిరింపులకు భయపడవద్దని పోలీసులు అందరికీ అండగా ఉంటారని ఎవరైనా ప్రలోభాలకు గురిచేసిన భయపెట్టిన అట్టి వారిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అట్టివారిపై తీవ్ర చర్యలు ఉంటాయని కావున అందరూ ఎవరి ఓటును వారు వేసి తమ ఇండ్లకు చేరుకొని పోలింగ్ ప్రశాంతంగా వాతావరణంలో జరిగేందుకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆర్కే వ్యాలీ సీఐ గోవిందరెడ్డి, వేముల ఎస్సై ధనుంజయుడు, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# నిస్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలి

## ఎస్పీ సిద్దార్థ్ కౌశల్



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఇతర రాష్ట్రాల నుండి విచ్చేసిన పోలీస్ బలగాలు, కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందికి స్థానిక సి.ఎస్.ఐ గ్రౌండ్ లో బందోబస్త్ విధులపై శనివారం జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ దిశా నిర్దేశం చేశారు. పోలింగు కేంద్రాల వద్ద, రూట్ మొబైల్స్ వారు నిర్వహించాల్సిన బందోబస్తు విధులు, భద్రత గురించి ఆయన పలు సూచనలు చేసారు. ఎన్నికల విధుల్లో ఎటువంటి అలసత్వం వద్దని, నిస్పక్షపాతంగా విధులు నిర్వహించాలని, 100 మీటర్ల పరిధిలో ఓటర్లు మినహా ఇంకెవ్వరూ ఉండకుండా చూడాలని ఆదేశించారు. ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికల నిర్వహణకు కృతనిశ్చయంతో పని చేయాలన్నారు. ఏ చిన్న సమస్య తలెత్తినా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో పులివెందుల డీఎస్పీ వినోద్ కుమార్, సీ.ఐలు, ఎస్సైలు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అమల్లోకి ఆంక్షలు 144 సెక్షన్

కలసపాడు మేజర్ న్యూస్ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ నెల రోజులుగా హోరెత్తించిన మైకులు ఒక్కసారిగా మూగబోయాయి. ఎన్నికల ప్రచారానికి తెరపడింది. కలసపాడు ఎస్ఐ నాగమురళి మాట్లా డుతూ ఎన్నికలు ముగిసే వరకు పోలింగ్ కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. ఐదుగురు మించి ఎక్కడైనా గుమిగూడితే చర్యలు తీసుకుంటారు. ఎన్నికలు ముగిసే వరకు రెండు రోజుల పాటు (11 సాయంత్రం 6 నుంచి మే 13 సాయంత్రం 6 గంటల వరకు) వైన్ షాపులు, బార్లు మూసి ఉంచుతారు. లిక్కర్ అమ్మకాలు నిషిద్ధం. పోలింగ్ ముంగిట ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు జరుగుతుంటాయి కాబట్టి పోలీసులు డేగకన్ను వేస్తారు. ఎన్నికల ఊరేగింపులు, ర్యాలీలు, సినిమాలు, టీవీల ద్వారా ప్రచారం నిర్వహించడం నిషిద్ధం. ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే రెండేళ్ల జైలు శిక్ష లేదా భారీ జరి మానా లేదా రెండు విధించే అవకాశం ఉంటుందని ఎస్సై అన్నారు.

# పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు పక్కాగా ఉండాలి

## డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పనులు వేగవంతం చేయండి

## పోలింగ్ కేంద్రాల వద్ద బారికేడింగ్ పటిష్టంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్





రాయచోటి, మదనపల్లె, కురబలకోట, మే 11: జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ రాయచోటి పట్టణంలోని నురానిమసీదువీధి, గుర్రంకొండ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని పోలింగ్ కేంద్రాలు, మదనపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, ఈశ్వరమ్మకాలనీలోని పోలింగ్ కేంద్రాలను కురబలకోట మండలం, మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మొత్తం 1609 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు ర్యాంపు, త్రాగునీరు, ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్, లైటింగ్ తదితర వసతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా బార్ కేడిగ్ పటిష్టంగా ఉండాలన్నారు. విభిన్న ప్రతిభావంతులు వంద శాతం ఓటు హక్కును వినియోగించుకొనెల పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపు,వీల్ చైర్స్ తో పాటుగా బి యల్ ఓ, విఆర్ఏను వారికి సహాయకులుగా అందుబాటులో ఉంచాలన్నారు. విభిన్న ప్రతిభావంతులకు వారి సమీపాన ఉన్న పోలింగ్ కేంద్రం లొకేషన్,మరియు బియల్ఓ, లేదా వి ఆర్ ఏ ఫోన్ నెంబర్ వారికి తెలియజేయాలని,ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వీల్ చైర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఓటర్లు, ఏజెంట్లు, అభ్యర్థులు మొబైల్ ఫోన్స్, ఐ పాడ్, టాబ్స్ మరియు ఇతర ఎలెక్ట్రానిక్ వస్తువులు పోలింగ్ కేంద్రంలోనికి తీసుకువెళ్ళడానికి అనుమతిలేదని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్న విషయం ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వీడియో కవరేజ్,మరియు వెబ్ క్యాసిటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విద్యుత్ అంతరాయం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీడియో కవరేజ్ కు సంబంధించి ఏయే పోలింగ్ కేంద్రంలో వీడియో కవరేజ్, వెబ్ క్యాసిటింగ్ ఏర్పాటు చేసేది వంటి పూర్తి వివరాలను మరియు వీడియో కవరేజ్ చేసే వ్యక్తి పేరు ఫోన్ నెంబర్ల వివరాలను నియోజకవర్గాల రిటన్నింగ్ అధికారులకు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మదనపల్లె జడ్పీ హైస్కూల్ కురబలకోటలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను పరిశీలించి ఎన్నికల కమీషన్ సూచనల మేరకు ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలన్నారు. పోలింగ్ సిబ్బందికి సామాగ్రిని అందించడంలో ఎలాంటి లోటుపాట్లు ఎదురుకాకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ సమస్య తలెత్తకుండా జనరేటర్లు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డీవో రంగ స్వామి, మదనపల్లి ఆర్డీవో హరిప్రసాద్, మదనపల్లి మున్సిపల్ కమిషనర్ ప్రమీల ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# స్లిప్పు పెట్టు.. నోటు పట్టు...

మొదటిపేజీ తరువాయి

ఇవ్వకపోతే ఓట్లు వెయ్యమని చెబుతుండడం చూస్తుంటే మరి ఓటుకు నోటు విషయంలో పరిస్థితి ఎలా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. మరి కోట్లకు కోట్లు ఖర్చుపెట్టి ఓట్లు కొనుగోలు చేసిన నాయకుల భవిష్యత్తు ఓట్ల ద్వారా కొద్ది గంటల్లో తెలియని ఉండగా, దాని ఫలితం కోసం మాత్రం 20 రోజులు వేచి ఉండవలసింది. మరి ఈ టెన్షన్ నాయకులు 20 రోజులు భరించాల్సిందే. మొత్తానికి ఓటుకు నోటు కొనుగోలు విషయంలో వైసిపి సఫలం కాగా, టిడిపి మాత్రం పాత ధోరణిలోనే విఫలమైందని పలువురు చర్చించుకుంటున్నారు..

# ఇష్.. గప్ చుప్...

మొదటిపేజీ తరువాయి

వారి మనసు మారకుండా చేసేందుకు అన్ని ప్రయ త్నాలు కొనసాగు తున్నాయి. ప్రచార సమయం ముగిసిన తర్వాత అధికారులు కూడా నిబం ధనల మేర గట్టి చర్యలు చేపట్టారు.చావో రేవో లాంటి ఈ ఎన్నికలలో ప్రచారం అయిపోయింది. ఇంక పోలింగ్ మిగిలింది.మరి ఓటర్ దేవుళ్ళు ఎవరిని కరుణిస్తారో వేచిచూడాలి.

# అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లు

మొదటిపేజీ తరువాయి

5 సంవత్సరాల కాలంలో రాయచోటి నియోజక వర్గంలోని బడుగు, బల హీన వర్గాలకు ఏ విధంగా మేలు చేసింది మీడియా ద్వారా, సోషియల్ మీడియాల ద్వారా ప్రజలకు వివరిస్తూ రావడం జరిగిందన్నారు. రాయచోటిని స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దినట్లు ఆయన తెలిపారు.రాజంపేట, మదనపల్లె అభ్యర్థులు జిల్లా కేంద్రం చేస్తాము అదరించండి అని ప్రచారాలు చేస్తున్నారని ఈ క్రమంలో రాయచోటిని జిల్లా కేంద్రం చేసిన తనను ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జగన్ మోహన్ రెడ్డి 2019లో సిఎంగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి సంక్షేమ పథకాలు మొదలయ్యాయని తెలి పారు. జగన్ 125 సార్లు బటన్ నొక్కి 2 లక్షల 70వేల కోట్లను నేరుగా లబ్ధిదా రుల ఖాతాలోకి వేయడం జరిగిందన్నారు. మరో మారు జగన్ మోహన్ రెడ్డికి అవకాశం కల్పించా లన్నారు. చేయూత, ఆసరా, ఈ బిసి నేస్తంకు నిధులను ఎన్నికల కోడ్ ముందే విడుదల చేస్తూ బటన్ నొక్కడం జరిగిందన్నారు. ప్రతి పక్ష నాయకులు ఈ నిధులను లబ్ధిదారులకు చేరనివ్వకుండా కోర్టులో కేసులు వేసి అడ్డుకోవడం జరిగిందన్నారు. దీని వల్ల పేద ప్రజల ఇబ్బందులు పడుతు న్నారని, దీని వల్ల మీకు ఎందుకు అంత బాధ అని ప్రశ్నించారు. రాయచోటి నియోజక వర్గానికి 12 కోట్లు ఇన్సూరెన్స్ రావాల్సి ఉందని ఆ నిదులను 14వ తేదీ విడుదల అవుతాయని వాటిని అడ్డుకోవద్దని విజ్ఞప్తి చేశారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు ఏమి చేశారో ప్రజలకు వివరించకుండా అమలు కానీ హామీలు గుప్పిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. జగన్ మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా అన్ని హామీలు నెరవేర్చారని తెలిపారు. నీరు-చెట్టు పేరుతో టిడిపి నాయకులు కోట్లు కాజేశారని ఆయన తెలిపారు. కరోనా సమయంలో ప్రజల మధ్యలో ఉంటూ కరోన బాధితుల కష్టాలను తెలుసుకుని వాటిని పరిష్కరం చడం జరిగింద న్నారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు మదనపల్లెకు వెళ్లితే మదనపల్లెను జిల్లా కేంద్రం చేస్తానని, రాజంపేటకు వెళ్లితే రాజంపేటను జిల్లా కేంద్రం చేస్తానని, రాయచోటికి వస్తే జిల్లా మార్పు లేదని తెలిపారన్నారు. కానీ జగన్ మోహన్ రెడ్డి రాజంపేటకు వస్తే రాయచోటే జిల్లా కేంద్రంగా ఉంటుందని స్పష్టంగా చెప్పారని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో జిల్లా కేంద్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. అంతే కాకుండా వ్యవసాయానికి నియోజక వర్గంలోని ప్రతి చెరువుకు నీరు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వసనీయతకు పట్టం కట్టండి

## - బాబు చెప్పే మోసపూరిత మాటలు ఎవరు నమ్మొద్దు
## - కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి
## - నాలుగు రోడ్ల కూడలి నుంచి ప్రధాన కూడళ్లో రోడ్ షో



వేంపల్లె మేజర్ న్యూస్: ఈనెల 13న జరిగే ఎన్నికల్లో విశ్వసనీయతకు పట్టం కట్టాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కోరారు. శనివారం వేంపల్లెలోని పులివెందుల రోడ్డు నుంచి ప్రధాన కూడళ్లలో శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి లతో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్పీపీ పేదల ప్రభుత్వమని అన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయ రంగాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి దేశంలోనే రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపారన్నారు. అన్ని వర్గాల ప్రజలను నట్టేట ముంచిన నమ్మక ద్రోహి చంద్రబాబు అని అన్నారు. వేంపల్లె మండలంలో సుమారు రూ. 625 కోట్లు మేర అభివృద్ధి జరిగిందన్నారు. అలాగే ముస్లిం మైనార్టీ సోదరుల చిరుకాల కోరిక ఉర్దూ జూనియర్ కళాశాల మంజూరు చేయడం, వాటి నిర్మాణం కూడా జరిగిందన్నారు. అదేవిధంగా రూ. 20 కోట్లతో వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రైతు బజార్, వైఎస్ఆర్ మెమోరియల్ పార్క్, క్రీడా వికాస కేంద్రం, ఫైర్ స్టేషన్, 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ లు, ఇలాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. ఇంకా పులివెందుల రోడ్డు, కడప రోడ్డు, గాంధీ రోడ్డులలో రోడ్డు విస్తరణ పనులు సుందరీ కరణ, ఫుట్ పాత్, అండర్ డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీరు, బస్టాండు ఇవన్నీ అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని, అవి కూడా ఆరు నెలల్లో పూర్తవుతాయన్నారు. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ స్థానాల్లో పులివెందుల నియోజకవర్గం మీ అందరి ఆశీస్సులతో నెంబర్ వన్ గా నిలచాలని కోరారు. అప్పట్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పోతిరెడ్డిపాడు రెగ్యులేటరీ 11 టీఎంసీల నుంచి 44 టీఎంసీల వరకు పెంచక పోయి ఉంటే మన చుట్టూ ప్రాంతాలు అన్నిటికీ చుక్క నీరు వచ్చేవి కాదన్నారు. జగనన్న ప్రభుత్వం వచ్చాక రూ. 240 కోట్లు ఆర్ఎన్ఆర్ ప్యాకేజీ చెల్లించి సిబిఆర్లో 2020 నుంచి క్రమం తప్పకుండా ప్రతి ఏడాది పది టీఎంసీలు నీరు నిలువ చేస్తున్నామన్నారు. వేంపల్లె చివరి ఆయకట్టు వరకు సిబిఆర్ పైడిపాలెం పిబిసి ద్వారా నీళ్లు అందిస్తున్నామన్నారు. మండలంలోని పాములూరు, అమ్మగారిపల్లె రైతు సోదరులకు పిబిసి నుంచి జిఎన్ఎస్ఎస్ ప్రధాన కాలువ ద్వారా నీరు అందించామన్నారు. ఈ విధంగా సాగునీరు అందించే విషయంలో రైతాంగానికి వైఎస్ఆర్పిపి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. 2014 చంద్రబాబు హయాంలో ఏ ఒక్క హామీ కూడా అమలు చేశారా మీరే చెప్పాలని అన్నారు. చంద్రబాబు ఏరు దాటే వరకు ఓడ మల్లన్న ఏరు దాటాక బోడి మల్లన్న అనేటట్లు వినసంపుగా మాట్లాడతారన్నారు. కావున చంద్రబాబు చెప్పిన మోస పూరిత హామీలను ఎవరు నమ్మొద్దని చెప్పారు. అలాగే తెలుగుదేశం పార్టీతో పాటు జనసేన, బిజెపి లను కూటమిగా కలుపుకొని ప్రజలందరినీ మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ ను కూడా పరోక్షంగా నియోజకవర్గాల్లో ఏవిధంగా ఎలా వాడుకోవాలో అన్ని విధాలుగా వాడుకుంటున్నారన్నారు. చంద్రబాబు ఎల్లో మీడియా ఇచ్చిన స్క్రిప్టును ఈ కాంగ్రెస్ నాయకులు చదువుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, అవినాష్ రెడ్డి లను ఇష్టం వచ్చినట్లుగా ద్వేషిస్తున్నారు.. అదే ఇప్పుడు మా అక్క చెల్లెమ్మలు మీలో ద్వేషాన్ని నింపాలని చూస్తున్నారని, దేవుడు దయతలిస్తే మీలో ప్రేమను నింపుతాడన్నారు. చంద్రబాబు ఆధ్వర్యంలో సిబిఐ ద్వారా వ్యవస్థలను అడ్డుపెట్టుకొని టార్గెట్ చేస్తూ మాపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కేవలం వైఎస్సార్సీపీకి పడే ఓట్లను చీల్చేందుకు కాంగ్రెస్ తో కుమ్మక్కై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారని తెలిపారు. వీళ్ళ ట్రాప్ లో పడి ఎవరూ మోసపోవద్దని చెప్పారు. విశ్వసనీయత కలిగిన జగన్మోహన్ రెడ్డిని అబద్ధాలు మాట్లాడే చంద్రబాబుకు గల తేడాను ప్రజలందరూ గమనించాలన్నారు. 2019 నుంచి వైఎస్ఆర్పిపి ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారన్నారు. చెప్పిన వాగ్దానాలు పథకాలన్ని చేసి చూపించారన్నారు. అంతేకాకుండా వేంపల్లె మండలంలోని అభివృద్ధి పనులన్నీ కొనసాగాలంటే మళ్ళీ జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కావున పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి లకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్పిపి మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మీ గాయత్రి, మాజీ జడ్పీటీసీలు షబ్బీర్ వల్లి, డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, హజ్ హౌస్ కమిటీ డైరెక్టర్ మునీర్, ఏపిఎండిసి డైరెక్టర్ సల్మా, తదితర వైఎస్ఆర్పిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైసిపి నుంచి జనసేన పార్టీలో 150 కుటుంబాల చేరిక



పుల్లంపేట, మేజర్న్యూస్ : మండల పరిధిలోని అప్పయ్య రాజుపేట పంచాయతీ నందుగల అరుంధతి వాడ కి చెందిన 150 కుటుంబాలు వైసీపీని వీడి మండల జనసేన నాయకులు పసుపులేటి వెంకటరమణ ఆధ్వర్యంలో కండువా కప్పుకోవడం జరిగింది. వీరందరికీ పార్టీ కండువా కప్పి సాధారణం గా స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాతం శెట్టి నాగేంద్ర, రాయలసీమ జోన్ వన్ కన్వీనర్ జోగినేని మణి, ఆలం రమేష్, బాలాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వైసిపి చేస్తున్న అరాచకాలు తట్టుకోలేక , జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశ యాలకు, అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలపాలి. రాష్ట్ర ప్రజల కు మేలు చేయాలని ఉద్దేశంతోనే పవన్ కళ్యాణ్ రాజకీయాలకు వచ్చారని పేర్కొన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించుకుని చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరా రు. ఈ కార్యక్రమంలో పెరియవరం సుబ్రమ్మణ్యం, విశ్వనాథ్, చిన్న, వెంకట య్య, ప్రసాద్, రాయచోటి శివయ్య, భరత్, హనుమాన్, కృష్ణ, మల్లి, పెంచల య్య, గురవయ్య, సుబ్బరామయ్య, రామాంజనేయులు, రమణయ్య, నారాయ ణ, ప్రశాంత్, సుబ్బరామయ్య, వెంకటసుబ్బయ్య, అరుణ్ కుమార్, రమణ , నాగరాజు, శివప్రసాద్, మహేష్ , సతీష్, రాజా, సుబ్బరాయుడు , చిట్టిబాబు, మహేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# బయటి నుండి వచ్చే స్థానిక ఓటర్లకు ఇబ్బందులు లేకుండా చర్యలు

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

కడప, మేజర్న్యూస్: ఓటింగ్ కోసం ఇతర ప్రాంతాల నుండి జిల్లాకు వచ్చే స్థానిక ఓటర్లకు చెక్ పోస్టుల వద్ద ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా ఓటరు గుర్తింపు కార్డును చూసి.. జిల్లాలోకి నుమతించాలని.. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.13న జరిగే ఓటింగ్ ప్రక్రియ కోసం 11వ తేదీ సాయంత్రం 6 గం?? నుండి సైలెన్స్, పీరియడ్, 144 సెక్షన్ అమలులోకి రానుండడంతో.. జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా 48 గంటల పాటు ఆంక్షలను కఠినతరం చేయడం జరుగుతుందన్నారు. ఈ రెండు రోజుల్లో ఇతర జిల్లాల నుండి జిల్లాకు వచ్చే స్థానిక ఓటర్లకు జిల్లా చెక్ పోస్టుల వద్ద, నియోజక వర్గాల చెక్ పోస్టుల వద్ద, అలాగే అనుమానిత వాహనాలు, వ్యక్తుల తనిఖీల్లో.. స్థానికంగా ఓటు వేయడానికి వచ్చే జిల్లా ఓటర్లు ఆయా స్థానిక నియోజక వర్గాల్లో నమోదైన ఓటరు గుర్తింపు కార్డును చూపించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్థానిక ప్రాంతాలకు చేరుకుని.. తమ ఓటుహక్కు వినియోగించుకోవచ్చన్నారు.

# ఓటమి భయంలో జగన్

## టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: వైఎస్ జగన్ ఈ రోజు పులివెందులలో ఓటుకు 2000/- పంచే దీన స్థితికి వచ్చాడంటే స్పష్టంగా ప్రజల్లో వ్యతిరేకత వస్తున్నదని వాళ్ల ఓటమిని తీర్మానంగా అంగీకరించినట్లే కదా అని పులివెందుల టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్ర నాథ్ రెడ్డి (బీటెక్ రవి) అన్నారు. పులివెందుల పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ ఈ రోజు పులివెందులలో ఓటుకు 2000/- పంచే దీన స్థితికి వచ్చాడంటే స్పష్టంగా ప్రజల్లో వ్యతిరేకత వస్తున్నదని వాళ్ల ఓటమిని తీర్మానంగా అంగీక రించినట్లే కదా అని అన్నారు. ప్రజలకు మీరు డబ్బులు పంపిణీ చేయలేదని ఎక్కడైనా ప్రమాణం చేసి చెప్పగలరా అని ఆయన నిలదీశారు. ఎమ్మెల్యేలుగా, ముఖ్యమంత్రిగా, ఎంపీలుగా చేసినవాళ్లు ఈరోజు ఓటర్ లకు భయపడి ఎక్కడ మాపై వ్యతిరేకత ఉందో అని ఓటుకు 2000 పంచుకునే దీనస్థితికి వచ్చారంటే నైతికంగా మేము విజయం సాధించినట్లేనని అన్నారు. మీ కుటుంబానికి మంచి జరిగితే నాకు ఓటు వేయండి అని జగన్ అంటున్నారు. నేను కూడా సూటిగా ప్రశ్నిస్తున్నాను. మంచి జరగడమంటే కరెంట్ బిల్లు పెరగడమా, రైతులకు ఇన్సూరెన్స్, డ్రిప్ పరికరాలు పంపిణీ చేయకపోవడమా అని అన్నారు. దాదాపు 1400 మంది జగన్ రెడ్డి మందు తాగి చనిపోయారని ఇదేనా నువ్వు ఆ కుటుంబాలకు చేసే మేలు. మద్యం నాసిరకంగాను, అధిక రేట్లకు అమ్మడం ప్రజలకు నువ్వు చేసిన మేలా. ఒక్క ఇండస్ట్రీ తెచ్చేదానికి కూడా లేదు. ఇక్కడ నిరుద్యోగులను ఇబ్బంది పెట్టడం మేలా అని అన్నారు. దొంగ ఓట్లు వేయడం, బూత్ క్యాప్చర్ గానీ చేస్తే సహించమని తెలిపారు. మా ఏజెంట్లకు ఏ చిన్న అవమానం జరిగినా ఒప్పుకునేది లేదని అలా కాదంటే నేను కూడా ఫ్యాక్షన్ కుటుంబం నుండే వచ్చానని చావడానికైనా చంపడానికైనా సిద్ధమని అన్నారు. దొంగ ఓట్లను వేస్తే పోలీసులకు పట్టివ్వడం జరుగుతుందని. దీంతో జీవితంలో అన్నీ కోల్పోతారని తెలిపారు. ప్రజలను స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓట్లను వేసుకోనివ్వండని తెలిపారు. ప్రతిసారి జగన్ ఇది పేదవాడికి, పెత్తందారికి పోటీ అంటున్నారు అదే కరెక్ట్ అయితే పేదవాడిని నేను. 750 కోట్లు చూపించుకున్న వ్యక్తి పెత్తం దారి అని అన్నారు. కాబట్టి పులివెందుల నియోజకవర్గ ప్రజలందరినీ కోరుతున్నా పేదవాడిని అయిన నాకు ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు. ఇన్నాళ్లు వైఎస్ కుటుంబానికి ఛాన్స్ ఇచ్చారు. ఈసారి నాకు ఒక్క ఛాన్స్ ఇవ్వండి నేను అంటే ఏమిటో నేను ఏమి అభివృద్ధి చేస్తానో చూడండని అన్నారు. దయ చేసి సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన నియోజకవర్గ ప్రజలను కోరారు..

# కదం తొక్కిన టిడిపి, బీజెపి, జనసేన శ్రేణులు

## హాజరైన షాజహాన్ బాషా, నల్లారి నిఖిలేష్ రెడ్డి



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలో టిడిపి,బీజెపి,జనసేన శ్రేణులు కదం తొక్కాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజయిన శనివారం పట్టణ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా,ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తనయుడు నల్లారి నిఖిలేష్ రెడ్డి,మూడు పార్టీల ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా అరాచక పాలనను అంతం చేసే సమయం ఆసన్నమైందన్నారు. మే 13తో ఏపీ ప్రజల కష్టాలు తొలగి పోయి, వారి జీవితాల్లో కొత్త వెలుగులు రాబోతున్నాయన్నారు. అరాచక, అవినీతి పాలనను కూకటి వ్రేళ్లతో పెకలించి వేయడమే లక్ష్యంగా టిడిపి, జనసేన,బిజెపి పార్టీలు కలిసి పోటీ చేస్తున్నాయన్నారు. ఇందులో భాగంగా ఉమ్మడి అభ్యర్థులకు ప్రజల నుండి అపూర్వ స్వాగతం లభించింది. ఎన్టీఆర్ కూడలి నుండి నీరుగట్టువారి పల్లెలోనే టమోటా మార్కెట్ యార్డ్ వరకు ఈ ర్యాలీ సాగింది. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుం దని, ప్రజల కష్టాలన్నీ తొలగిపోతాయన్నారు. రాష్ట్రవ్యాప్తం గా ఉమ్మడి పార్టీ అభ్యర్థులు ప్రభంజనం సృష్టిస్తారని, నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి, షాజహాన్ బాషా అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ ర్యాలీలో శ్రీరామ్ చినబాబు, నాదెళ్ల విద్యాసాగర్, ఆర్.జె.వెంకటేష్, ముసలి కుంట నాగయ్య, దారం అనిత, శ్రీరామ హరి హరన్, జంగాల శివరాం రాయల్, నవీన్ చౌదరి, బాలు స్వామి, పచ్చిపాల వసంత కుమార్, బెల్లె రెడ్డి ప్రసాద్, ఎస్.ఏ.మస్తాన్, నాగూర్ వలి, షంషీర్, రామకృష్ణ ఆచారి, మార్పురి నాగార్జున బాబు, యర్రబల్లి వెంకట రమణారెడ్డి, బొమ్మిశెట్టి పురుషోత్తం, డ్యాన్స్ రెడ్డెప్ప, రామూర్తి నాయుడు,నాదేళ్ల శివన్న, సంగం హరి, మోడెం సిద్ధప్ప, రామి శెట్టి నీలకంఠ,రామిశెట్టి ఆంజనేయులు, బీదం గురునాథ్ యాదవ్, చెంద్రా యుడు, నాదెండ్ల అరుణ్ తేజ,బాలమాలి శేఖర్,మాకినేని చంద్రశేఖర్, కత్తి లక్ష్మన్న, ఇంతియాజ్, బీబీ సైదు పెద్దఎత్తున ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యన్‌డిఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి

## బిజెపి యస్సి మోర్చా రాష్ట్ర మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు



జమ్మలమడుగు మేజర్ న్యూస్ 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగం గా బిజెపి యస్సి మోర్చా రాష్ట్ర మీడియా కన్వినర్ మేకల ఆంజనేయులు ఆధ్వర్యంలో జమ్మలమడుగు పట్టణం లోని దుత్తలూరు, రోటరినగర్‌లలో ఇంటింటికి తిరిగి జమ్మలమడుగు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే యన్‌డిఏ కూటమి అసెంబ్లీ అభ్యర్థి చదిపిరాళ్ళ ఆది నారాయణ రెడ్డి కమలం గుర్తుకు పార్లమెంట్ అభ్యర్థి భూపేష్ రెడ్డి సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మేకల ఆంజనేయులు మాట్లాడుతూ యస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ అగ్రవర్ణ పేదలందరూ అభివృద్ధి చెందాలన్న, చేనేత కార్మికులకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్ ప్రయాణం, ఉచితంగా బియ్యం, నిరుద్యోగ యువతకు భృతి, 4 వేల రూపాయలు పెన్షన్ కావాలంటే కమలం సైకిల్ గుర్తులకు రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్య క్రమంలో బిజెపి నాయకులు కులాయప్ప, ఓబులేసు, సుధాకర్, బాబు, రాజశేఖర్, సుబ్బగాళ్ళ నరసింహులు పాల్గొన్నారు.

# ఒక్క సారి అవకాశం ఇచ్చి ఆదరించండి

## ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి



ములకలచెరువు,మేజర్ న్యూస్, మే 11: ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా ములకలచెరువు పార్టీ కార్యాలయంలో తంబళపల్లి నియో జక వర్గ యన్డియే కూటమి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి విలేఖరుల సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ నియో జకవర్గ ప్రజలకు ఐదేళ్లుగా ఉపాధి లేదు ఉద్యోగాలు లేవు, విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు, భూకబ్జాలు, పాపాఘ్ని ఇసుక మాఫియా గనుల మాఫియా, అక్రమ కేసులు సామాన్యుల పై వేధింపులు, ఒకటేమిటి ఎన్ని అరాచకాలు జరిగాయి అన్నది అందరికి తెలిసిన విషయమే అని ఇప్పటికైనా మేల్కొని సరైన నిర్ణయం తీసుకోకపోతే రేపు నియోజక వర్గం భవిష్యత్తు మన పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి వెలుతుంది అనడంలో ఎటువంటి సందేహము లేదు అని తెలి పారు. ఎటువంటి అల్లర్లు అరాచకాలు దౌర్జన్యాలు లేని ప్రశాం తమైన తంబళ పల్లి మనం చూడాలి అంటే అరాచక శక్తులను గద్దె దించాలని అందుకు ప్రజలు సహకరించాలని నాపై నమ్మకంతో నాకు ఓటు వేయాలని ఒక అవకాశం ఇవ్వాలని కోరారు.

# ఎన్డీఏ కూటమిలో 150 కుటుంబాలు చేరిక



జమ్మలమడుగు మేజర్ న్యూస్ నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం 150 కుటుంబాలు అభ్యర్థులైన ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి ఇలా ఆధ్వర్యంలో 150 కుటుంబాలు తెలియజేసిన పార్టీ కార్యాలయంలో కండువా కప్పుకొని చేరారు అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే కాలంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే అన్ని రకాలుగా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అంది స్తారని తెలిపారు వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు ఏనాడో మంచి చేసిన దాఖలాలు లేవని అన్నారు రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని వారన్నారు అనంతరం అభ్య ర్థులు మాట్లాడుతూ రాబోయేది ఎన్డీఏ కూటమి ప్రభుత్వమేనని ప్రతి ఒక్కరూ గట్టిగా నిలబడి తమ ఓటు హక్కును ఎమ్మెల్యే అభ్యర్థి అయిన కమలం గుర్తుపై ఆదినారాయణ రెడ్డికి ఎంపీ అభ్యర్థి అయిన భూపేష్ రెడ్డికి సైకిల్ గుర్తుకు ఓటు వేసి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామాల ప్రజలు కార్యకర్తలు దేవగుడి అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# కూటమి అభ్యర్థుల కే మా మద్ధతు

## రాష్ట్ర సగర (ఉప్పర) సంఘము




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ రాష్టంలో సగర కులస్థులు కూటమి కే మద్దతూ తెలుపు తున్నట్లు ఆ సంఘము రాష్ట్ర సగర జే.ఏ.సీ చైర్మన్ మాదాసు మురళీ తెలిపారు. స్థానిక కడప జిల్లా సగర సంఘము కార్యాలయంలో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ గతంలో జగన్మోహన్ రెడ్డి సగర కులస్తులకు రాజ్యాం గ పదవులతో పాటు,బి.సి - డిలో వున్న సగరులను బి.సి - ఏకి చేరుస్తూ విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తా అంటూ ప్రగల్భాలు పలుకరని చివరకు మొండి చేయి చూపించారు, సగర కార్పొరేషన్ కి రూపా యి కేటాయించకుండా నిర్వీర్యం చేశారన్నారు. స్థానిక శాసనసభ్యులు రాచ మల్లు ప్రసాద్ రెడ్డి కళ్యాణ్ మండపానికి అమౌంటే ఇస్తా అని చెప్పి కాలం గడిచిన మాయ మాటలతో పబ్బం గడుపుతూ ఓట్లు కొల్ల గొట్టే ప్రయత్నం చేస్తున్నరు అని అన్నారు. కూటమి అభ్యర్థిలకు ఓట్లేసి గెలిపించితినే రాష్ట్రం అన్నిరకాకల అభివృద్ధి చవండుగుతుంది అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సగర సంఘము కార్యదర్శి రాజశేఖర్, కడప జిల్ల ప్రధాన కార్యదర్శి వెంకటేష్, ఉపాధ్యక్షులు వరుకూటి సుబ్బా రాయుడు, రవి చంద్ర పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ సభకు హాజరైన మల్లెల పవన్ కుమార్ రెడ్డి



మదనపల్లె, మేజర్‌న్యూస్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా కడపలో ఏపీసీసీ అధ్యక్షురాలు,కాంగ్రెస్ పార్టీ కడప పార్లమెంట్ అభ్యర్థి వై.ఎస్.షర్మిల ఆధ్వర్యంలో శనివారం జరిగిన ప్రచార ముగింపు సభకు ముఖ్య అతిథిగా ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ విచ్చేశారు. ఈ సభకు మదనపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఇందులో భాగంగా ముందుగా ఇడుపులపాయలోని వైయస్సార్ ఘాట్ వద్ద దివంగత మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మల్లెల పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రసంగం పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపిందని,ఏపీ ప్రజలను ఆలోచింపజేసే విధంగా ఉందన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక హోదా,రైతు రుణమాఫీ అమలు,కడప బెంగళూరు రైల్వే లైను,తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి రూ.5 వేలు తదితర హామీలను నెరవేరుస్తామని ఆయన తెలిపారన్నారు. ఏపీకి తీవ్ర అన్యాయం చేసిన భారతీయ జనతా పార్టీతో వైసీపీ, టిడిపి,జనసేన పార్టీలు అంటకాగుతున్నాయని ఆ పార్టీలకి ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్లేనన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉజ్వల భవిష్యత్తు కొరకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అత్యంత మెజారిటీతో గెలిపించాలని రాహుల్ గాంధీ కోరడం జరిగిందన్నారు. రాహుల్ గాంధీ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి రావడం కాంగ్రెస్ పార్టీ గెలుపునకు సంకేతమన్నారు.

# ఓటు హక్కు సద్వినియోగం మనందరి బాధ్యత

### స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఆకట్టుకున్న ఐక్యతా ర్యాలీ

### నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్

కడప, మేజర్‌న్యూస్: "ఓటు హక్కు సద్వినియోగం మనందరి బాధ్యత" అని మే 13న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ లో ప్రతి ఓటరూ ఓటు వేసేందుకు తరలి రావాలని... జిల్లా ఎలెక్షన్ కంట్రోల్ రూమ్ ప్రత్యేక పర్యవేక్షకులు, కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్ పిలుపునిచ్చారు. శనివారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా నీ ఓటు, నీ భవిష్యత్తు అంటూ.. ఓటు హక్కు వినియోగంపై కడప నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐక్యతా ర్యాలీని.. జిల్లా ఎలెక్షన్ కంట్రోల్ రూమ్ ప్రత్యేక పర్యవేక్షకులు, కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు.. ఓటు హక్కు విలువను చాటి చెప్పేందుకు, కొత్త ఓటర్లను ప్రోత్సహించడంతో పాటు.. ఓటింగ్ నమోదు ప్రక్రియను మరింత సులభతరం చేయడమే %ఎాఉజుఖా% (సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ & ఎలక్టర్ పార్టిసిపేషన్) కార్యక్రమం ఉద్దేశం అన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారంతా ఓటు హక్కును పొంది, బాధ్యతగా.. ఓటుహక్కుని వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఎన్నికల్లో కూడా.. అమూల్యమైన, విలువైన ఓటుహక్కును సద్వినియోగించుకుని.. ప్రజాస్వామ్య దేశంలో పటిష్టమైన నాయకులను ఎన్నుకోవాలన్నారు. మే 13న జరుగనున్న సాధారణ ఎన్నికల్లో 2019 వ సంవత్సరం కన్నా ఎక్కువ శాతం ఓటింగ్ నమోదు కావాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ పోలింగ్ రోజు ఓటు వేసేందుకు తరలిరావాలని యువ ఓటర్లకు ఆయన పిలుపునిచ్చారు. కడప సంధ్యా సర్కిల్ వద్ద ప్రారంభమైన ర్యాలీ.. ఓటర్లలో నూతనోత్సాహాన్ని నింపే.. పలు సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలతో.. కోటిరెడ్డి సర్కిల్ మీదుగా ఏడు రోడ్ల కూడలి వరకు సాగింది. అనంతరం ఏడురోడ్ల కూడలిలో "మానవ హారం" నిర్వహించారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ ఆఫీసర్ ఎ.నాగేశ్వరరావు, స్టెప్ సీఈవో సాయి గ్రేసీ, మెప్మా, నగర పాలక సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువ ఓటర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ మాటలు నమ్మి ముస్లింలు మోసపోవద్దు

### టిడిపి నేత మహమ్మద్ షబ్బీర్



వేంపల్లె మేజర్‌న్యూస్: జగన్ మాటలు నమ్మి ముస్లిం మైనార్టీలు మోసపోవద్దని టిడిపి సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్ అన్నారు. శనివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల పక్షపాతి చంద్రబాబు నాయుడు అన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎంపికి, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న టిడిపి అభ్యర్థులకు చెందిన సైకిల్ గుర్తుకు ముస్లిం సోదరులు ఓటు వేయాలని కోరారు. 2019 నుండి 2024 వరకు వైసీపీ పాలనలో ముస్లిం మైనార్టీలకు చాలా అన్యాయం జరిగిందన్నారు. ముస్లిం పేద ప్రజలకు ఒక్క పథకం ద్వారా కూడా లబ్ది జరగలేదని, ముస్లింలకు ప్రత్యేకమైన పథకం లేకుండా చేసిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. ఇలాంటి జగన్‌కు ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. 2014-19 వరకు సాగిన టిడిపి పాలనలో రంజాన్, సంక్రాంతి తోఫాలను అందించడం జరిగిందని, మసీదుల్లో పని చేసే మౌజన్ లకు, ఇమామ్ లకు ప్రతినెల గౌరవ వేతనాలు చెల్లించే వారన్నారు. జగన్ పాలనలో మసీదులకు రంగులు కొట్టుకొనే పరిస్థితి లేదన్నారు. టిడిపి పాలనలో విదేశాల్లో చదివే ముస్లిం విద్యార్థులకు రూ.15 లక్షల వరకు ఆర్థిక సాయం అందించడం చేయడం జరిగిందన్నారు. ప్రతి మండలంలో శ్మశాన వాటికలకు ప్రహరీ గోడలతో పాటు మసీదుల మరమ్మత్తులకు నిధులు విడుదల చేయడమైందన్నారు. ఉర్దూ భాషను రెండవ ప్రాధాన్యత కల్పించడమైందని, టిడిపి పాలనలో విజయవాడ, కడప ప్రాంతాల్లో హజ్ హౌస్‌లు ఏర్పాటు చేశామన్నారు. ముస్లింల సంక్షేమం, అభివృద్ధికి ప్రత్యేక కృషి చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఈ ఎన్నికల్లో చంద్రబాబుకు ఓటు వేస్తారో లేక జగన్ కు ఓటు వేస్తారో ముస్లిం ప్రజలు ఆలోచించాలని కోరారు. హజ్ కు వెళ్లే ముస్లింలకు రూ. లక్ష సబ్సిడీ ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చినట్లు చెప్పారు. అలాగే టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే దుల్హన్ పథకం కింద వివాహాలు చేసుకొనే ముస్లిం ప్రజలకు రూ. లక్ష ఇవ్వడం జరుగుతుందన్నారు. ముస్లిం సోదరులందరికి ఉపాధి కోసం రూ.5 లక్షల నుండి రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు, ముస్లింలకు కావాల్సింది మంత్రి పదవులు కాదని జీవన భృతి కావాలన్నారు. ముస్లిం కుటుంబాల్లో ఉన్న పిల్లల అందరికి అమ్మ బడి కింద ఒక్కొక్కరికి రూ. 15 వేలు, యాభై ఏళ్లు నిండిన ప్రతి ముస్లిం మహిళలకు ఫించన్ అందజేయడం జరుగుతుందని, వైసీపీ మాయలో పడి ముస్లిం ప్రజలు మోసపోవద్దన్నారు. ముస్లిం ప్రజల కోసం పాటు పడే చంద్ర బాబుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఓటును వృధా చేసుకోకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇస్ రజాక్, ఫయాజ్, పీరా సాహెబ్, షరీఫ్, అల్లా బకష్, లాడెన్, జబిబుల్లా, ఇలియాస్ పాల్గొన్నారు.

## ఈవీఎంల ఓటుపై అవగాహన



యర్రగుంట్ల మేజర్‌న్యూస్ : సోమవారం జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ఈవీఎం ఓటు నమూనాలను చూపిస్తూ అవగాహన కల్పించారు. ఎలక్షన్ ప్రచారం చివరి రోజైన శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన వైసిపి దండే రవి ప్రకాష్ ఆధ్వర్యంలో మండలంలోని తిప్పలూరు, హనుమగుత్తి గ్రామాల్లోని ఎస్సీ కాలనీ నందు పోలింగ్ బూత్ నందు ఈవీఎం లను ఉపయోగించి విధానాన్ని చూపిస్తూ ప్రచారం నిర్వహించారు. అనంతరం రవి ప్రకాష్ మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధీర్ రెడ్డి ఆదేశానుసారం, ఎస్సీ కాలనీలలోని వారికి అవగాహన కల్పిస్తూ ఎమ్మెల్యే ఎంపీల ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో హనుమ గుత్తి ఏసుదాసు, జీవయ్య, రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, చిన్న రాయుడు, చెన్నయ్య మొదలైన వారు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో చిన్నారిని గొంతు నులిమిన తండ్రి



వేంపల్లె, మేజర్‌న్యూస్: స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో మద్యం మత్తులో చిన్నారిని తండ్రినే కాలయముడై గొంతు నులిమి హత్య చేశాడు. వివరాల్లోకి వెళ్తే వేంపల్లె పంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న సురేష్, సంధ్య అనే భార్యా భర్తలు పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తు న్నారు. వీరికి ఏడాది వయస్సు ఉన్న శ్రీనివాసులు అనే కుమారుడు ఉన్నాడు. సురేష్‌కు మద్యం త్రాగే అలవాటు ఉంటుంది. సంతోషంగా ఉన్న కుటుం బంలో మద్యం మత్తు విషాదంలోకి నెట్టింది. శనివారం మద్యం త్రాగి వచ్చిన సురేష్ ఇంట్లో ఉన్న ఏడాది వయస్సు గల శ్రీనువాసులను గొంతు నులిమి వేయడం జరిగింది. ఈ విషయాన్ని స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మద్యం మత్తులో ఉన్న సురేష్ ను అదుపులోకి తీసుకున్నారు. చిన్నారి శ్రీనువాసులు తల్లి సంధ్య పుట్టుకతోనే మూగరాలు. చిన్నారిని చంపిన సురేష్ తన భార్య సంధ్యపైన నేపాన్ని నెట్టాలని చూడడం జరిగింది. పోలీసులు గట్టిగా విచారణ చేయడంతో తానే చిన్నారిని చంపినట్టు తండ్రి సురేష్ ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. చిన్నారిని చంపే సమయంలో తన భార్య కూడా ఇంట్లోనే ఉన్నట్లు నిందితుడు చెప్పారు. చిన్నారి మృతి చెందడంతో తల్లి సంధ్య కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నది. మృతి చెందిన చిన్నారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హత్య చేసిన సురేష్ ను పోలీ సులు అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరాలు వెల్లడించారు.

## రాష్ట్రంలో అరాచక పాలన పోయి మంచి పాలన కావాలి

### మండల నాయకుడు శ్రీధర్ రెడ్డి



వీరబల్లి మేజర్ న్యూస్: రాష్ట్రంలో అరాచక పాలన పోయి మంచి పాలన కావాలి అని కోరుకునే ప్రజలందరూ కూడా సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటును బాబు పెట్టిన సూపర్ సిక్స్ పథకాలు పేద ప్రజలకు మేలు జరిగే విధంగా ఉన్నాయని ఆలోచించి మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేస్తున్నారని వీరబల్లి ప్రజలు బీసీ కులాలు ఎస్సీ,ఎస్టీ మైనార్టీ కులాలు మీరందరూ కూడా మనకు మంచి నాయకుని ఎన్నుకునే విధంగా ఆలోచించాలని కోరుకుంటున్నాను. రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థి సుగవాసి బాల సుబ్రహ్మణ్యంకి మీ అమూల్యమైన సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని కోరుకుంటున్నాను. ఆపదలో ఉంటే అర్ధ గంటలో ఆదుకునే నాయకుడు మన సుగువాసి బాల సుబ్రమణ్యం అలాంటి మంచి గొప్ప నాయకుడు పేద వాళ్లపై అభిమానం ఉన్న నాయకుడు అటువంటి నాయకుడు న్యాయం కోసం ప్రాణాలు ఇస్తాడు ఎంతటి వాడిని ఎదిరించి నిలబడకుండా నాయకుడు ఈ రాజంపేట నియోజకవర్గం లో ఒకసారి ఆయన ఎమ్మెల్యేగా చూడాలని మన సారా కోరుకుంటూ వీరబల్లి మండల ప్రజలు తరపున, బీసీ నాయకుల తరపున మన సుగవాసి బాల సుబ్రహ్మణ్యం సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రార్థన ఇట్లు మీ టిడిపి మండల నాయకుడు శ్రీధర్ రెడ్డి కోరుకుంటున్నాను.

## ప్రజలు మాట నిలుపుకొనే నాయకుడిని గెలిపించాలి

### వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: సోమవారం జరుగునున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు మాట నిలుపుకొనే నాయకుడిని గెలిపించాలని స్థానిక వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మండలంలోని కామనూరు గ్రామంలో ఆయన శనివారం ఉదయం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి కామనూరు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమం, ప్రొద్దుటూరు శాసనసభ్యుడిగా తాను చేసిన అభివృద్ధిని కామనూరు ప్రజలకు వివరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కడప పార్లమెంట్ అభ్యర్థిగా వైయస్ అవినాష్ రెడ్డికి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎవరెన్ని కుట్రలు చేసినా అంతిమ విజయం వైకాపాదే

## యువనాయకుడు విజయసాగర్ రెడ్డి




వీరబల్లి మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ఎవరు ఎవరితో కలిసి వచ్చిన అభివృద్ధిని ఆకాంక్షిస్తే అందలం ఎక్కిస్తారన్నది జగనన్న సిద్ధాంతమని రామలక్ష్మణుల గెలుపుకు ఎలాంటి సందేహం లేద ని రాజంపేట నియోజకవర్గ యువ నాయకుడు విజయసాగర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ప్రస్తు త రాజకీయ పరిస్థితులపై తమ అభిప్రాయాలను తెలియజేస్తూ కూటములు ఏకమైన కుటుంబ సభ్యులు విమర్శలు చేస్తున్న గత ఐదు సంవత్స రాల కాలంలో ఇంటింటికి అందిన సంక్షేమ పథకాలు రాష్ట్రంలో జరిగినటు వంటి అభివృద్ధి పనులు అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు కల్పిస్తూ అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన కొనసాగగా మంచి జరిగితేనే ఆశీర్వదించాలన్న జగనన్న మాటలకు కట్టుబడి రాష్ట్ర ప్రజలు ఏక పక్షంగా తమ తీర్పులు ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, టిడిపి జన సేన బిజెపి పార్టీలు కూటమిగా వస్తు అబూత కల్పనలతో రూపొందించిన టువంటి మేనిఫెస్టోను ప్రజల ముందు ఉంచి లబ్ధి పొందాలనుకున్నటువంటి కూటమి నాయకులకు నిరాశే ఎదురవుతుందని 2014లో ఇవే బూటకు హామీ లతో అందలం ఎక్కిన చంద్రబాబు ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయకపోగా తన రాజకీయ చతురతతో ఎన్నికలకు ముందు పెన్షన్లు పెంచి పసుపు కుంకుమలు అందించి లబ్ధి పొందాలనుకున్న చంద్రబాబుకు ప్రజలు గట్టి గుణపాఠం చెప్పారని కానీ వాటి నుండి ఎలాంటి గుణపాఠం నేర్చు కోక పోగా మళ్లీ అదే దుర్బుద్ధితో మోస పూరిత హామీలు ప్రజల ముందు ఉంచు తున్నారని ప్రజలు మరోసారి వాటిని తిప్పి కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని మే 13న ఎన్నికలు జూన్ 4వ తారీఖున ఫలితాలు వస్తాయని గెలిచేది వైకాపా పార్టీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోధి జగన్మోహన్ రెడ్డి అని ధీమా వ్యక్తం చేశారు.

# ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలి

### పోలింగ్ బూత్‌లో గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు

### సిఐ జీవన్ గంగనాద్ బాబు



లక్కిరెడ్డిపల్లె మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో నాలుగో విడతభాగంగా సార్వత్రి క ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని రాజకీయ పార్టీ నాయ కులు కార్యకర్తలు సహకరించాలని సిఐ జీవన్ గంగానాథ్ బాబు పేర్కొన్నారు శనివారం లక్కిరెడ్డిపల్లి సిఐ సర్కిల్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులకు కార్యకర్తలకు సమావేశం లో సూచించారు ఈ సందర్భంగా సీఐ జీవన్ గంగానాథ్ బాబు మాట్లాడుతూ 13వ తేదీ జరగబోవు సార్వత్రిక ఎన్ని కలలో అన్ని రాజకీయ పార్టీలు ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా సహకరిం చాలని కోరారు పోలింగ్ జరిగే రోజున సి ఆర్ పి సి 1973 లోని 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలింగ్ బూత్ 100 మీటర్లు పరిధిలో ఎవరు కూడా గుంపులు గుంపులుగా ఉండడం ఓటర్లను ఓటు వేయమని అభ్యర్థించడం లాంటివి చేయకూడదని ఓటర్లకు స్లిప్పులు పంచడం ఓటర్లను పోలింగ్ బూతు లకు తరలించడం లాంటి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు పోలింగ్ కేంద్రాల్లో సెల్ ఫోన్లు నిషిద్ధమని లక్కిరెడ్డిపల్లి మండలంలోని పోలిం గ్ కేంద్రాల్లో నిఘానేత్రం పర్యవేక్షణలో ఉంటుందని లక్కిరెడ్డిపల్లి మండలం సున్నితమైన మండలాల జాబితాలో ఉన్నందున పోలింగ్ కేంద్రాల్లో జాగ్రత్తగా వివరించాలని ఎస్సై విష్ణువర్ధన్ అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు, హెడ్ కానిస్టేబుల్ రాంప్రసాద్ కానిస్టేబుల్ రామా నుజన్ రెడ్డి కానిస్టేబుల్ గంగాధర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో 144 సెక్షన్ అమల్లో ఉంది ఎస్.ఐ. చంద్రమోహన్



వీరబల్లి మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో, జిల్లా ఎస్పీ, ఆదేశాల మేరకు, అలాగే రాయచోటి డీఎస్పీ, రూరల్ సిఐల సూచనల మేరకు, నేడు సాయంత్రం 5 గంటల నుండి మండలంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని వీరబల్లి ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ, ప్రజలు కిరాణా షాపులు టీ బంకులు పెట్రోల్ బంకులు రచ్చబండలు హొటలలో గుంపులు గుంపులుగా ఉంటే. ఏ ప్రదేశంలో నైనా గుంపులుగా ఉంటే చర్యలు తీసుకోబడును, అని హెచ్చరించారు. దీనిపై కేసులు కూడా నమోదు చేస్తామని తెలియజేశారు. మద్యం సేవించి గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్ప వన్నారు. 11వ తేదీ నుండి 13 వ తేదీ వరకు ఎవరి గ్రామాల్లో వాళ్ళు ఉండాలని, పోలింగ్ బూత్ చుట్టుపక్క గల ఇండ్లలోని వారు వారి కుటుంబ సభ్యులు తప్ప వేరేవారిని వారి ఇండ్లలో ఉంచుకోరాదని హెచ్చరించ డమయినది. ప్రజలు కూడా సహకరించాలని ఎస్.ఐ. తెలియజేశారు.

# మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక పట్టణంలో గుర్తు తెలియని వ్యక్తి గవర్న మెంట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ అనారోగ్యంతో మరణించగా అంతిమ సం స్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఫౌం డర్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి శనివారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్ర దాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. అదేవిధంగా స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు అనారోగ్యం చేత మరణించిన వృద్ధు రాలికి ఈరోజు సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు...వైకుంఠ రథం లేకపోవడంతో అనాథ మృతదేహాన్ని బైక్ పై తీసుకొని వెళ్ళడం జరిగింది. ఎవరైనా దాతలు ఉంటే మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ కు వైకుంఠ రథంను మా సంస్థకు దాతలు అందించగలరు..ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు,ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్,అశోక్ కుమార్,ప్రసంగి, కృప అగ్ని షారున్ ట్రస్ట్ సభ్యు లు పాపిశెట్టి వెంకట లక్షుమ్మ ,సుమన్ బాబు,శ్రీరామ్ మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే 91 82972 53484, 91 91822 44150. ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరారు.

# వైపిపి ఎన్నికల ప్రచారం



రామసముద్రం మేజర్‌న్యూస్: రామసముద్రం మండలం రామసముద్రం పంచాయితీ బోయ వీధి, బజార్ వీధిలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో రామ సముద్రం ఎంపిపి కుసుమకుమారి, సచివాలయ కన్వీనర్ భాస్కర్, పాలాబ త్తుల సుబ్రహ్మణ్యం, మహబూబ్ బాషా.ఆధ్వర్యంలోగ్రామ నాయకులు కార్య కర్తలతో కలిసి ప్రతి ఇంటికి వెళ్ళి జగనన్న ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఈనెల 13 వతేదిన జరగబోయే ఎన్ని కల్లో మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్ ఎంపీ కదిరెడ్డి మిథున్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించి ప్రతీ ఒక్కరు తమ అమూ ల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించు కుని జగనన్న సంక్షేమ పాలన కొనసాగించుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ కుసుమకుమారి సచివాలయ కన్వీనర్ భాస్కర్, పాలాబత్తుల సుబ్రహ్మా ణ్యం ,మహబూబ్ బాషా, బాబా, జబీబాషా, జబివుల్లా, అంజమ్మ , హరి, ఇంతియాజ్, కరీముల్లా, హైదర్ మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# యువత బాధ్యతగా జీవించాలి

### సెంటర్ డైరెక్టర్ యేసు వరప్రసాద్, రిటైర్డ్ హెడ్మాస్టర్ పాపిరెడ్డి



కడప రూరల్ మేజర్‌న్యూస్: యువత బాధ్యత కలిగి జీవించాలని దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని పాస్టరల్ సెంటర్ డైరెక్టర్ యేసు వరప్ర సాద్, రిటైర్డ్ హెడ్మాస్టర్ పాపిరెడ్డిలు అన్నారు. నగర శివారు ప్రాంతంలోని రామాంజనేయపురంలో ఉన్న పాస్టరల్ సెంటర్ నందు గత రెండు రోజులుగా కడప మేత్రాసన కతోలిక యువతి యువకులకు వివాహ తర్ఫీదు శిక్షణ తరగ తులను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువతి యువ కులు తమ బాగాస్వామి యాన్ని ఎంచుకోవడంలో మంచి నిర్ణయాలు తీసుకో వాలని తెలిపారు మంచి కుటుంబ నిర్మాణం కోసం యువత కృషి చేయాలని చెప్పారు. తల్లిదండ్రుల పట్ల గౌరవ మర్యాదలు కలిగి జీవించాలని అన్నారు భార్యాభర్తలు ఆత్మీయ జీవన విధానం కలిగి ఉండాలని బోధించారు అనంతరం అన్నమయ్య యూనివర్సిటీ ప్రొఫెసర్ సత్యం, మాసాపేట విచా రణ గురువు, దేవసహాయం, సెయింట్ జోసెఫ్ జూనియర్ కాలేజీ మరియా పురం ప్రిన్సిపాల్ లక్కినేని మరియదాస్‌లు మాట్లాడుతూ, క్రైస్తవ యువత ఇతరులకు ఆదర్శంగా జీవించాలని తల్లిదండ్రులు సన్మార్గంలో నడుస్తూ పిల్లలను పుణ్యమార్గంలో నడిపించాలని హితవు పలికారు. అనంతరం దివాకర్ పూజను నిర్వహించి శిక్షణ పొందిన యువతి యువకులకు సర్టిఫికె ట్లను ప్రధానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలతో యువతను పాస్టరల్ నిర్మల, సహాయ గురువు సిస్టర్ నిర్మల ఉత్సాహపరిచారు, కార్యక్రమంలో ఫాదర్ లారెన్స్, ప్రభాకర్ విలియమ్స్ కస్పరాజు శాంతి సేవా సొసైటీ వ్యవస్థా పకులు మడగలం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో మరోసారి వైకాపాదే అధికారం

మదనపల్లె, మేజర్‌న్యూస్: ఏపీలో మరోసారి వైకాపా అధికారం చేపట్టబో తుందని,జగన్మోహన్ రెడ్డి రెండవసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరి స్తారని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ అన్నమయ్య జిల్లా కన్వీనర్ సి.ఎం.రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా నవరత్నాలు అనే సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు.రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను సకాలంలో సమర్థవంతంగా అమలు చేశా మన్నారు. తన తండ్రి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి రాజకీయ వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న జగన్మోహన్ రెడ్డి నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా సంక్షేమ పాలన అందించారని కొనియాడారు.సంక్షేమ పథకాలే వైకాపా విజయానికి సోపానాలన్నారు.అంతేకాకుండా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,తంబళ్లపల్లి,పీలేరు,రాయచోటి,మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థులు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి,చింతల రామచంద్రారెడ్డి,గడికోట శ్రీకాంత్ రెడ్డి, నిస్సార్ అహ్మదులతో పాటు అన్నమయ్య, వైఎస్సార్ జిల్లాలలోని వైకాపా ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులు తిరుగులేని విజయం సాధిస్తారని ఆయన స్పష్టం చేశారు.

# తెలుగుదేశం పార్టీలో చేరిన రంప వారి పల్లి యువత



చిట్వేలి మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి మండలంలో తెలుగుదేశం పార్టీ ఉమ్మడి బిజెపి జనసేన పార్టీ సిద్ధాంతాలను వచ్చి యువత భావిస్థాయిలో పార్టీలో చేరుతున్నారు నేడు రంప వారి పల్లెలో తుంగ చరన్ కాకర్ల నాగార్జున అధ్యక్షతన యువత తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలన వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా తయారైందని పరిపాలన అధ్యక్షుడైన అపారఅనుభవం కలిగిన రాజకీయ నాయకుడు ముఖ్యమంత్రిగా ఉండాలని లేకపోతే రాష్ట్రం తిరిగి 20 సంవత్సరాలు వెనుకకు వెళ్ళిపోతుందని రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా ఉమ్మడి కూటమి నీ బలపరచవలసిన అవసరం ఉంది అందువల్లనే తెలుగుదేశం పార్టీ లో చేరామని వారు తెలిపారు.

# హత్య రాజకీయాలు ఆగాలంటే ధర్మం గెలవాలి

## ఎంపీ అభ్యర్థి వైయస్ షర్మిలా రెడ్డి



రాజుపాళెం,మేజర్ న్యూస్: అతి కిరాతకంగా వివేకానంద రెడ్డిని చంపారని ఈ హత్యా రాజకీయాలు ఇంతటితో ఆగాలంటేఈ ఎన్నికల్లో న్యాయం గెలవాలని ఏపీపీసీ చీఫ్, కాంగ్రెస్ పార్టీ కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిల రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం సాయంత్రం కొర్రపాడు,రాజుపాళెం గ్రామాల్లో ఏపీ న్యాయ్ యాత్ర ప్రచార రథంలో ప్రజలను ఉద్దేశించి షర్మిల రెడ్డి ప్రసంగించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డగా మీ ముందుకు వచ్చాననన్నారు. రాష్ట్రం, ప్రపంచమంతా కడప జిల్లా ఎన్నికల్లో న్యాయమా, నేరం గెలుస్తుందా అని ఎదురు చూస్తున్నారన్నారు గొడ్డలి రాజకీయాలు ఇంతటితోనే ఆగిపోవాలన్నారు. హంతకులు చట్టసభకు వెళ్లకూడదన్నారు. ప్రజలు ఆలోచించి ధర్మాన్ని గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా చట్టసభకు వెళ్ళతానని అప్పుడే ప్రజలకు సేవ చేసే భాగ్యం కలుగుతుందన్నారుఈ ఎన్నికల్లో చివరిగా రాజుపాళెం మండలంలోనేనా ప్రచారం ముగిసింది అన్నారు ఎంతో ఉత్కంఠంగా ఒకప్పుడు జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో నాన్నను రాజుపాళెం మండల ప్రజలు గెలిపించారన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి పూల నజీర్ అహ్మద్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి సారథ్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మేలు జరిగిందన్నారుఈ ఎన్నికల్లో కడప ఎంపీ అభ్యర్థి షర్మిలారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా తను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో షర్మిల రెడ్డిని చూసేందుకు మహిళలు ప్రజలు తరలివచ్చారు.

# వైఎస్ఆర్‌కు నివాళులు అర్పించిన రాహుల్ గాంధీ



రాహుల్ గాంధీకి స్వాగతం పలికిన కాంగ్రెస్ నేతలు

వేంపల్లె మేజర్ న్యూస్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమాధికి కాంగ్రెస్ అధినేత, ఎంపి రాహుల్ గాంధీ ఘనంగా నివాళు లర్పించారు. శనివారం జిల్లా పర్యటనలో భాగంగా ప్రత్యేక విమానంలో కడప ఎయిర్ పోర్ట్ కు కాంగ్రెస్ పార్టీ కడప పార్లమెంటు అభ్యర్థి, పిసిసి ఛీప్ షర్మిలా రెడ్డితో కలిసి కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ విచ్చేశారు. అనంతరం కడప ఎయిర్ పోర్ట్ నుండి హెలికాప్టర్ లో రాహుల్ గాంధీ, షర్మిలా రెడ్డిలు ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రానికి మధ్యాహ్నం 12 గంటలకు చేరుకున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ సలహాదారుడు కెవిపి రామచంద్రరావు, షర్మిలా రెడ్డి భర్త బ్రదర్ అనిల్ కుమార్ రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలికారు. అనంతరం హెలిప్యాడ్ నుండి ప్రత్యేక కాన్వాయ్ ద్వారా వైఎస్ఆర్ సమాధి వద్దకు రాహుల్ గాంధీ చేరుకున్నారు. వైఎస్ఆర్ సమాధి వద్ద దాదాపు అరగంట పాటు ప్రార్థనలు చేశారు. వైఎస్ఆర్ సమాధి వద్ద వైఎస్ఆర్ గురించి షర్మిలా రెడ్డి, రాహుల్ గాంధీ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం సమీపంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహనికి రాహుల్ గాంధీ పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం అక్కడ నుండి బయలుదేరి హెలిప్యాడ్ కు చేరుకొని హెలికాప్టర్ ద్వారా కడపలో జరిగే బహిరంగ సభకు వెళ్లారు. రాహుల్ గాంధీ ఇడుపులపాయలోని వైఎస్ఆర్ సమాధి వద్దకు విచ్చేయడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే అనుమతి ఉన్న వారికి మాత్రమే లోపలికి పంపించారు. రాహుల్ వెంట కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# దేశానికి మార్గదర్శకుడు వైఎస్సార్

మొదటిపేజీ తరువాయి





కాంగ్రెసు సిద్ధాంతమని బీజేపీ కి వ్యతిరేకంగా పోరాడి కాంగ్రెస్ ను రెండు సార్లు కేంద్రంలో అధికారంలోకి తెచ్చిన గొప్ప నాయకుడిని చెప్పారు. అయితే ఏపి సిఎం జగన్ మాత్రం బీజేపీ కి మద్దతుగా ఉండడం విడ్డూరమన్నారు. బీజేపీ నీ జగన్ ఒక్క మాట అనక పోవడమే దీనికి నిదర్శనమని అన్నారు చంద్రబాబు, జగన్ ల అవినీతి బయట పడుతుందని మోడీ కి భయపడుతున్నారని పేర్కొన్నారు ఏపి హక్కులు డిల్లీలో వినపడాలంటే రాష్ట్రం లో కాంగ్రెస్ రావాలని కోరారు ఏపి విభజన అయ్యాక బీజేపీ ఎన్నో హామీలు చేసిందని అవన్నీ తుంగలో తొక్కిందని ధ్వజమెత్తారు. నరేంద్ర మోడీ ఇచ్చిన వాగ్దానాలను ఒక్కటి కూడా అమలు చేయలేదని మండిపడ్డారు ప్రత్యేక హెూదా మరిచారని,పోలవరం ప్రాజెక్టు పై నిర్లక్ష్యం చూపిస్తున్నారని నిప్పులు చెరిగారు అలాగే కడప స్టీల్ ఏమైందని ప్రశ్నించారు. బీజేపీ ముందు ఏపి ఆత్మ గౌరవం తల దించుకొందని ఆరోపించారు. 2014 లో కాంగ్రెస్ మళ్ళీ అధికారంలో వచ్చి ఉంటే అన్ని హామీలు నెరవేరేవన్నారు. 2024 లో కాంగ్రెస్ అధికారంలో వచ్చాకా ఇచ్చిన ప్రతి వాగ్ధానం అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. ఏపి 10 ఏళ్లు ప్రత్యేక హెూదా ఇస్తామని చెప్పారు పోలవరం ప్రాజెక్టు కడతామని అన్నారు. కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాలు 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారు. కేజీ టు పిజి వరకు ఉచిత విద్య అమలు చేస్తామని చెప్పారు. నిరుపేదలకు పక్కా ఇండ్లు కట్టిస్తామన్నారు 2.25లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు చరిత్రలో ఎవరు చేయని ఆలోచనలు చేస్తున్నామని తెలిపారు- ప్రతి కుటుంభం నుంచి ఒక బీద మహిళను ఎంపిక చేస్తామని అన్నారు ఆ మహిళకు బ్యాంక్ ఖాతాలో లక్ష రూపాయలు ఏడాదికి ఇస్తామని చెప్పారు. ప్రతి నెల 8500 రూపాయలు ఇస్తామని చెప్పారు. కోట్లాది మంది జీవిత శైలి మారుతుందని అన్నారు. తాము అధికారంలోకి కోట్లాది మంది నీ లక్షాది కారులం చేస్తామని హామీ ఇచ్చారు దేశ ప్రజలను మోడీ మోసం చేసి నయవంచక పాలన చేస్తున్నాడని విమర్శించారు రైతులకు కనీస మద్దతు ధర ఇస్తామని చెప్పారు. ప్రతి ఏడాది 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఉపాధి హామీ పథకాన్ని 400 కి పెంచుతామన్నారు. రాజ్యాంగాన్ని రక్షించే పనిలో ఉన్నామని స్పష్టం చేశారు రాజ్యాంగం పరిరక్షిస్తే మనకు హెూదా వస్తుందని పేర్కొన్నారు రాజ్యాంగం ద్వారానే పోలవరం ప్రాజెక్టు వస్తుందని అన్నారు- మోడీ భారత రాజ్యాంగాన్ని నాశనం చేయాలని కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు మోడీ నియంతలా తన సొంత రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నాడని అన్నారు భారతీయుల భవిష్యత్ రాజ్యాంగం మీద ఆధారపడి ఉందని స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు లభించిన హక్కులు దేశ రాజ్యాంగం తోనే సాధ్యమని చెప్పారు సిబిఐ ఛార్జ్ షీట్ లో కాంగ్రెస్ పార్టీ వైఎస్సార్ పేరును చేర్చలేదని దీనిపై ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇస్తున్నారని ధ్వజమె త్తారు వైయస్ బిడ్డ నా చెల్లెలు వైఎస్ షర్మిల ఇవ్వాళ మీ ముందు నిలబడిందని నా చెల్లిని పార్లమెంట్ కు పంపాల్సిన బాధ్యత మీదే అన్నారు. వెఎస్సార్ సైద్ధాంతిక విలువలు షర్మిల లో ఉన్నాయని చెప్పారు. నా చెల్లెలి షర్మిల తరుపున ఏపి ప్రజల వాగ్ధానం అడుగుతున్నాని కోరారు షర్మిల ఎం పి అయితే ఏపి ప్రజల ఆలోచనలు డిల్లీలో వినిపిస్తుందని అన్నారు షర్మిల ముందు ఏ సిబిఐ ఏ ఈడీ నడవదని అన్నారు ఈ సభలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు ఎం పి అభ్యర్థి వైఎస్ షర్మిల, ఎమ్మెల్యే అభ్యర్థి టికే అఫ్జల్ ఖాన్, సయ్యద్ సలావుద్దీన్, ప్రముఖ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం




ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: గత 5 సంవత్సరాల వైసీపీ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని టిడిపి నాయకులు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ వై.ఎస్.జబీవుల్లా విమర్శించారు. శనివారం ఆయన స్థానిక వన్ టౌన్ పోలీసు స్టేషను సమీపంలోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అన్ని రకాలుగా అలోచించి ప్రజలు ఓటు వేయాలని కోరారు. జగన్ మోహన్ రెడ్డి ఒక్క అభివృద్ధి కూడా చేయలేదని, పోలవరం ప్రాజెక్టు కానీ, ఇరిగేషన్ ప్రాజెక్టులు ఏ మాత్రం పూర్తి కాలేదని, ఒక్క పని పూర్తి కావాలంటే కొన్ని నెలల సమయం తీసుకుంటున్నారని విమర్శించారు. రైతులు కూడా చాలా నష్టపోతున్నారని తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి కి ఓటు వేస్తే ప్రజలు అన్యాయం అయిపోతారని తెలిపారు. జగన్ కేవలం నవరత్నాలు నమ్ముకొని పరిపాలన చేస్తున్నాడన్నారు. లిక్కర్లో కోట్లు సంపాదించాడని, అది కూడా నాసిరకం మద్యమన్నారు. చంద్రబాబు నాయుడు బిజెపితో ప్రత్యక్షంగా పొత్తు పెట్టుకున్నాడని జగన్మోహన్ రెడ్డి లాగా చీకటి వ్యాపారం చేయలేదన్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నిజాలు మాత్రమే మాట్లాడతానని అంటున్నారని ప్రొద్దుటూరులో జరిగే ప్రతి అసాంఘిక కార్యక్రమాలు చేయించేది ఆయనేనని, వరదరాజులు రెడ్డిని గెలిపిస్తే అసాంఘిక కార్యక్రమాలు జరగనివ్వమని ప్రొద్దుటూరులో మార్పు రావాలంటే తెలుగుదేశం ప్రభుత్వం రావాలని సైకిల్ గుర్తుకు ఓటు వేసి వరదరాజులు రెడ్డిని గెలిపించాలని వివరించారు. టిడిపి అధికారంలోకి వస్తే వైసిపి నాయకులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందికి గురి చేయమని భరోసా ఇచ్చారు. మద్యపాన నిషేధం విషయంలో జగన్ మాట తప్పాడని విమర్శించారు. 4 శాతం రిజర్వేషన్ల విషయంలో ముస్లింలు అపోహలు వీడి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# సార్వత్రిక ఎన్నికల సందర్భంగా 13న స్థానిక సెలవు

## అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు అమలు చేయాలి : జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్

రాయచోటి, మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఈ నెల 13న జిల్లా వ్యాప్తంగా స్థానిక సెలవు మంజూరు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, ఎం . అభిషిక్త్ కిశోర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ నిర్వహణ సందర్భంగ సోమవారం జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రయివేటు, స్థానిక సంస్థలు, కార్యాలయాలు, పరిశ్రమలకు, ప్రభుత్వ, ప్రయివేటు బ్యాంకులకు స్థానిక శెలవు దినంగా ప్రకటించడమైనదని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఈ విషయాలను సంబందిత అధికారులు తప్పక అమలయ్యేలా చర్యలు చేపట్టి ఓటింగ్ ప్రక్రియను శాంతియుత, వాతావరణంలో జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.